సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శుక్రవారం | 17 నవంబర్ 2023 | పేజీలు 8

## నాయి బ్రాహ్మణ కుల వృత్తికి పేటెంట్ హక్కు కల్పించాలి

**మా కడుపులు కొడుతున్న కార్పొరేట్ సెలూన్ షాపులను తిరుపతిలో పెట్టనీయం..**
**నేడు కార్పొరేట్ సెలూన్ షాపులకు నిరసనగా తిరుపతిలో సెలూన్ షాపులు బంద్**
**నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవులపాటి బుజ్జి బాబు**


తిరుపతిలో ధర్నా చేస్తున్న నాయీ బ్రాహ్మణులు

2



# విషజ్వరాలతో విలవిల

- వణుకుతున్న జిల్లా
- ఆసుపత్రుల నిండా రోగులే
- చిన్నారులను సైతం వదలని డెంగ్యూ

" విషజ్వరాల భారిన పడి ప్రజలు విలవిలలాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు జ్వరాలతో బాధపడుతున్నారు. మొదట దగ్గు, పడిశంతో మొదలై ఆ తరువాత జ్వరం వచ్చి ప్రాణాంతకంగా మారుతోంది. ఇది ఇలా ఉండగా మరో వైపు డెంగీ కేసులు కూడా పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. "

వెదురుకుప్పం, మేజర్ న్యూస్:
కోవిడ్ బారినపడి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలపై విష జ్వరాలు కోరలు చాచడంతో ప్రజలు మంచాలకే పరిమితమై పోతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రబలుతున్న విషజ్వరాల కారణంగా పల్లెలు, పట్టణాలు వణికిపోతున్నాయి. చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులు దాకా విష జ్వరాల బారిన పడి బక్క చిక్కి పోతున్నారు. జలుబు, దగ్గు, జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు జనం క్యూ కడుతున్నారు. సీజనల్ వ్యాధులే అని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. కానీ డెంగ్యూ భారీన పడి చిన్నారులు అవస్థలకు గురవుతున్నారు. రక్త నమోనాలు సేకరించి డెంగ్యూ అని నిర్ధారణకు రావడంతో తల్లిదండ్రులు హడాలెత్తిపోతున్నారు. ప్లేట్ లెవెల్స్ తగ్గిపోయిందని వైద్యులు తల్లిదండ్రులకు సూచించడంతో పెద్ద పెద్ద కార్పొరేట్ వైద్యశాలలను సంప్రదించి వేలాది రూపాయలను అప్పులు చేసి వెచ్చిస్తున్నట్లు తెలిసింది. డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు లేకపోవడంతో వ్యాధిగ్రస్తులు వేలాది రూపాయలు ప్రైవేట్ వైద్యశాలలకు వెచ్చిస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 174 మంది డెంగ్యూ కేసులతో ఇబ్బంది పడుతున్నట్లు అధికార గణాంకాలు తెలియజేస్తున్నాయి. కానీ ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్సలు పొందుతున్న రోగుల సంఖ్య అధికంగానే ఉంటుందని తెలుస్తోంది. వెదురుకుప్పం మండలంలో ఇప్పటివరకు ఐదు డెంగు కేసులు

మిగతా 2 లో



## పంచమి తీర్థానికి ఏర్పాట్లు

**తిరుచానూరును పరిశీలించిన టీటీడీ ఈవోధర్మారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి**



తిరుచానూరు, మేజర్ న్యూస్ :
తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరగా నవంబరు 18న జరుగనున్న పంచమి తీర్థం ఏర్పాట్లను గురువారం టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, పంచమి తీర్థం నిర్వహణకు అవసరమైన ఇంజినీరింగ్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. తిరుపతి నుంచి తిరుచానూరుకు వచ్చే మార్గంలో అయ్యప్ప స్వామి గుడి వద్ద, జడ్పీ హైస్కూల్లో మరియు పూడి రోడ్ వద్ద దాదాపు 25 వేల మంది వేచి ఉండేలా జర్మన్ షెడ్లు ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. ఈ భక్తులకు షెడ్లలో అన్నప్రసాదము, కాఫీ, పాలు, అల్పాహారము, తాగునీరు అందిస్తామన్నారు. మహిళలకు పురుషులకు తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు, తిరిగి వెళ్లేందుకు గేట్లు, బారికేడ్లు , సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండడంతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పోలీసులతో సమన్వయం చేసుకుని

మిగతా 2 లో

## వైసీపీని గద్దెదింపడమే లక్ష్యం

- పవన్ కళ్యాణ్ మాటే మాకు వేద వాక్కు
- ఎమ్మెల్యే అరాచకాలను ఇంటింటా వివరిస్తాం
- టీడీపీ,జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో నేతలు


జనసేన టీడీపీ కమిటీ ఉమ్మడి సమావేశంలో నాయకులు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:
వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదింపడమే లక్ష్యంగా పనిచేస్తామని టీడీపీ, జనసేన నాయకులు ప్రకటించారు. పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు గురువారం శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన - తెలుగుదేశం నియోజకవర్గ స్థాయి ఉమ్మడి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జనసేన పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, వీర మహిళలు, జనసైనికులతో వెళ్లి జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా సమన్య కమిటీ సమావేశానికి హాజరయ్యారు. శ్రీకాళహస్తి పట్టణం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వందల మంది జనసైనికులతో కలిసి టీడీపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన - టీడీపీ ఉమ్మడి సమన్వయ సమావేశంలో జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం

మిగతా 2 లో

# ఇందిరానగర్ సచివాలయంలో జగనన్న కార్యక్రమంకు స్పందన అంతంత మాత్రమే

**- పట్టిక ఆవిష్కరణకు ఎంపీపీ పద్మప్రియ గైర్హాజరు**



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు డాష్ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమంకు తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం, ఇందిరానగర్ సచివాలయం నందు స్పందన అతంతమాత్రమే కనిపించింది. 33 రకాలు సంక్షేమ పథకాలు ద్వారా 16,60,18,195 అందించినప్పటికీ, కార్యక్రమం గురించి ప్రజలకు తెలియజేప్పి, రప్పించడంలో అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలం అయ్యారని స్పష్టంగా అర్ధం అయింది. కార్యక్రమం ఆరంభ సమయం షెడ్యూల్ మండలం అంతటా కూడా ముందుగా తెలియజేసినప్పటికి,ఎక్కడ సమావేశం నిర్వహించాలో నిర్ణయం తీసుకోలేని అధికారుల పనితీరుతో, కేవలం రెండు గంటల ముందు గ్రామస్థులకు తెలియపరచడంతో ప్రజల నుండి పెద్దగా స్పందన లేదు. అధికారుల పనితీరుకు నిలువుటద్దం. ప్రభుత్వ కార్యక్రమంకే ఇలా ఉంటే,ఇక సామాన్యుల పట్ల ఈ మండల అధికారులు ప్రవర్తించే తీరు అర్థం చేసుకోగలరు. స్థానిక ఎంపీటీసీ ఐన ఎంపీపీ పద్మప్రియ గైర్హాజరు( జిజిఎంపికి కూడా హాజరు కాలేదు) ఇందిరానగర్ సర్పంచ్ సల్లా వీరభద్రయ్య,ముస్లింపాలెం సర్పంచ్ అబ్దుల్ మజీద్ మల్లంగ్,(ఇద్దరు సర్పంచ్లు), పంచాయతీ వార్డు సభ్యులు,వాలంటీర్లు,గృహసారథులు, వైసిపీ నాయకులు,జగనన్న అభిమానులు,సంక్షేమ పథకాల లబ్ధిదారులు అందరూ కలిపి సుమారు 3500 పైగా ఉన్న సచివాలయంలో 70 మందికి దాటలేదు అంటే ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలలోనికి తీసుకెళ్లాడానికి అధికారులు చేస్తున్న కృషికి అద్దం పడుతుంది. ఇందుకు జగనన్న పేదలందరికి ఇళ్ళు పథకమే నిదర్శనం. సరైన స్థలం నిర్ణయంలో అప్పటి రెవిన్యూ అధికారులు, ప్రస్తుత నాయకుల పనితీరుతో ప్రజలు విసిగిపోయారేమో అనిపిస్తుంది. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఇందిరానగర్ వార్డు సచివాలయ పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం అందించిన లబ్ధి..ప్రత్యక్ష నగదు బదిలీ (డిబిటీ) జగనన్న అమ్మ ఒడి 366 మందికి 1,64,62,000/-, జగనన్న విద్యా దీవెన 217 మందికి67,97,886/-, జగనన్న వసతి దీవెన 175 మందికి 27,07,662/-, వైయస్సార్ రైతు భరోసా 242 మందికి 1,15,90,150/ డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల భీమా కు లేరు, వైయస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు 46మందికి,81,131/-, రైతులకు ఇన్పుట్ సబ్సిడి లేరు -వైయస్సార్ పెన్షన్ కానుక 426 మందికి 3,98,70,000/-, వైయస్సార్ చేయూత 254 మందికి 1,11,93,750/-, వైయస్సార్ ఆసరా 398 మందికి 1,29,81,021/-, వైయస్సార్ సున్నా వడ్డీ స్వయం సహాయ సంఘాలకు 589 మందికి 28,67,922/-, వైయస్సార్ కాపు నేస్తం లేరు, వైయస్సార్ ఈ బీసీ నేస్తం 28 మందికి 7,50,000/-, వైయస్సార్ కళ్యాణమస్తు / షాది తుఫా ఇద్దరికి రికి లక్ష యాభై వేలు రూపాయలు, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ 107 మందికి 44,27,062/-, డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య ఆసరా 66 మందికి 3,87,650/-, గృహ నిర్మాణము 52 మందికి 75,75,231/-, వైయస్సార్ భీమా 8 మందికి 12,60,000/-, వైయస్సార్ వాహన మిత్ర 17 మందికి 3,80,000/-, వైయస్సార్ నేతన్న నేస్తం 16 మందికి 12,48,000/-, జగనన్న చేదోడు 13 మందికి 3,20,000/-, తెల్ల రేషన్ కార్డుల వారికి ప్రత్యేక కోవిడ్ సహాయం815 మందికి 8,15,000/-, జగనన్న తోడు( వడ్డీ) 96 మందికి 49,369/-, ప్రత్యక్ష నగదు బదిలీ12,19,13,834/-, కాగా పరోక్ష ప్రయోజనాలు ఇంటి స్థలాలు 52 మందికి 1,27,92,000/-, జగనన్న విద్యా కానుక 221 మందికి 15,69,542,/-, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బై జ్యూస్ కంటెంట్ తో కూడిన ట్యాబుల పంపిణీ 28మందికి 3,70,216/-, జగనన్న తోడు (రుణాలు)147మందికి 27,36,993/-, జగనన్న గోరుముద్ద 246 మందికి 24,37,122/-, వైయస్సార్ సంపూర్ణ పోషణ 240మందికి 44,95,200/-, ఇంటింటికి రేషన్ 902 మందికి 1,97,03,288/-,పరోక్ష ప్రయోజనాల మొత్తం 4,41,04,361/అయింది. ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రయోజనాల మొత్తం16,60,18,195/- ,విదేశీ విద్యా దీవెన ,వైయస్సార్ మత్స్యకార భరోసా,వైఎస్సార్ ఉచిత పంటల బీమా వైఎస్సార్ కాపు నేస్తం ,వైయస్సార్ కంటి వెలుగులకు లబ్ధిదారులు లేరు. పై పథకాలాన్ని అర్హులైన అందరూ అక్కచెల్లెమ్మలకు అన్నదమ్ములకు అవ్వదాతలకు పారదర్శకంగా లంచాలకు వివక్షకు తావు లేకుండా అందించడం జరిగిందని తెలిపారు. సంక్షేమ పథకాలకు సంబందించిన సహాయం, పిర్యాదుల కొఱకు జగనన్నకు చెబుదాం 1902 కు తెలియపరచవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,మండల వైసిపీ కన్వినర్ దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నరేంద్ర, అబ్దుల్, అధికారులు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం రాజు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ కుల వృత్తికి పేటెంట్ హక్కు కల్పించాలి

**తిరుపతి,మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణుల కులవృత్తి తమ కులానికి చెందిన వారు మాత్రమే చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం పేటెంట్ హక్కు కల్పించాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవులపాటి బుజ్జిబాబు ప్రభుత్వాన్ని కోరారు. తిరుపతిలో కార్పొరేట్ సెలూన్ షాపుల ఏర్పాటును ఖండిస్తూ తిరుపతిలో మూడు రోజులుగా నగరంలోని నాయి బ్రాహ్మణులు అందరూ నిరసన చేపట్టారు. అనంతరం తిరుపతి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుజ్జి బాబు మాట్లాడారు. తిరుపతిలో సుమారు 2000 పైగా నాయి బ్రాహ్మణ కులానికి చెందిన కుటుంబాలు కులవృత్తినే నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నామన్నారు. అయితే నేడు వివిధ కులాలకు చెందిన కార్పొరేట్ సంస్థలు సెలూను షాపులు, మసాజ్ సెంటర్లు, బ్యూటీ పార్లర్లు పేరిట కార్పొరేట్ హంగులతో ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ఎన్నో దశాబ్దాలుగా కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న వేలాది నాయి బ్రాహ్మణ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సెలూన్ షాపులు రావడంతో చిన్న చిన్న అద్దె గదులలో బార్బర్ షాపులు నిర్వహించుకుంటున్న నాయి బ్రాహ్మణులు కుటుంబ పోషణ లేక అప్పులు చేసి పూట గడపాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇటీవల నగరంలోని భవాని నగర్ సర్కిల్లో క్రిస్టియన్ మైనార్టీ కి చెందిన వ్యక్తి కార్పొరేట్ సెలూన్ షాప్ ను ఏర్పాటు చేయడాన్ని తామంతా తీవ్రంగా వ్యతిరేకిచ్చామని చెప్పారు. కార్పొరేట్ సెలూన్ షాపులను తిరుపతిలో రానీకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజులలో నాయి బ్రాహ్మణులు అందరూ ఏకమై తిరుపతి పరిసర ప్రాంతాలలో ఎటువంటి శుభ అశుభ కార్యక్రమాలు జరిగిన నాయి బ్రాహ్మణులు పాల్గొనకుండా తీర్మానం చేయబోతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో తిరుపతిలో కార్పొరేట్ సెలూన్ షాపులు రానీయకుండా తాము చేస్తున్న ఉద్యమానికి రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్దతు పలకాలని కోరారు. కార్పొరేట్ సెలూన్ షాపులను ఏర్పాటు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం తిరుపతిలో సెలూన్ షాపులన్నిటినీ మూసివేసి నిరసన ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు ఆవుల పాటి బుజ్జి బాబు తెలిపారు. తమ కులవృత్తి పేటెంట్ హక్కు కల్పించాలని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమల్లు పుల్లయ్య, టిటిడి పాలకమండలి సభ్యులు యానాదయ్య ల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విన్నవించేలా చూడాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తిరుపతి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సిబ్యాల సుధాకర్, గౌరవాధ్యక్షులు రామనారాయణ, సీజర్స్ శేఖర్, అవిలాల మునికృష్ణ, ఫైన్ కట్స్ మునిరాజా, యుగంధర్, నాగరాజు, పవన్, కుమార్ పాల్గొన్నారు.

## పంచమి తీర్థానికి ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రతి ఏడాది పంచమి తీర్థంకు విచ్చేసే భక్తుల సంఖ్య పెరుగుతూ ఉందని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టినట్లు ఈవో వివరించారు.పద్మపుష్కరిణిలో మధ్యాహ్నం 12 గంటలకు చక్రస్నానం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. షెడ్లలో వేచి ఉన్న భక్తులను చక్రస్నానంకు గంట ముందుగా పుష్కరిణి లోకి అనుమతిస్తామన్నారు. తెలిపారు. పంచమి తీర్థం ప్రభావం రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనంతో వ్యవహరించి పుణ్యస్నానాలు ఆచరించాలన్నారు. అంతకుముందు ఈవో, జిల్లా ఎస్పీ, అయ్యప్ప స్వామి గుడి వద్ద, జడ్పీ హైస్కూల్లో, పూడి మార్గంలో ఏర్పాటు చేసిన జర్మన్ షెడ్లు, పద్మ పుష్కరిణి,క్యూ లైన్లు, బారికేడ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వి బిసి సిఈవో షణ్ముగ కుమార్ ,సిఈ నాగేశ్వరరావు,ఎస్ ఈ -3 సత్యనారాయణ, విద్యుత్ విభాగం ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, అదనపు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సునీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీని గద్దెదింపడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గొప్పగా అలోచించి జైలు గోడల మధ్య పొత్తు ప్రకటించిన జనసేనాని నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అధినేత మాటే మాకు వేద వాక్కుగా భావించి రానున్న ఎన్నికలల్లో రాష్ట్రంలో వైసీపీని గద్దె దింపి జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు ఎలాంటి భేదాబిప్రాయాలు లేకుండా పని చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచకాలను, నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మదుసూధన్‌రెడ్డి చేస్తున్న దోపిడీలను ఇంటింటికీ వివరించి ప్రజల్లో ప్రభుత్వం అవినీతిని ఎండగడుతామని తెలిపారు. ఉమ్మడి పార్టీలు ఆదేశాల మేరకు రానున్న నెల రోజులు నియోజకవర్గంలో మినీ మానిఫెస్టో ను ఇంటింటికీ టీడీపీ నాయకులతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండల స్థాయి నుండి, గ్రామ స్థాయి వరకు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు సమన్వయంతో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ సమిష్టిగా పని చేసి పవన్ కళ్యాణ్ ఆశయం, నారా చంద్రబాబు నాయుడు అనుభవాన్ని రాష్ట్ర ప్రజలకు అందించేలా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, వీర మహిళలు, నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విషజ్వరాలతో విలవిల

(మొదటి పేజీ తరువాయి)

నమోదైనట్లు ప్రభుత్వ వైద్యులు నిర్ధారణకు వచ్చారు. కానీ ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం పొందుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుందని పలువురంటున్నారు. మండలంలోని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిత్యం జ్వరాలతో ఓపి సంఖ్య పెరిగిపోతుంది. ఇదే రీతిలో మండలంలోని ప్రైవేటు ఆసుపత్రులలో సైతం జ్వర పీడితులు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. విష జ్వరాల కారణంగా రోగులు కోలుకోలేని దీనస్థితిలో కొట్టిమిటాడుతున్నారు. జ్వర పీడితులు ఆహారం తీసుకోవడంలో ఇబ్బందులు పడుతూ బక్క చిక్కి పోతున్నారు. ప్రతి ఏడాది ఏదో ఒక రీతిలో ప్రజలపై వ్యాధులు దాడులు చేస్తున్నాయని పలువురు వాపోతున్నారు. విష జ్వరాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. జ్వరాలు కారణంగా మండల స్థాయి ప్రజలు పట్టణాలకు వెళ్లి వైద్యం చేపించుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, పారిశుద్ధ్యపు పనులను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురంటున్నారు.

**విష జ్వరాలపై భయపడవలసిన అవసరం లేదు-వైద్యాధికారిణి సురేఖ**

మండలంలో వ్యాపిస్తున్న విష జ్వరాల పట్ల రోగులు భయపడవలసిన అవసరం లేదని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ వివరించారు. జ్వరం వచ్చిన వెంటనే రోగులు ప్రైవేటు వైద్యశాలను ఆశ్రయించకుండా ప్రభుత్వ వైద్యశాలకు రావాలన్నారు. వైద్యులు సూచించిన సలహాలను పాటించాలన్నారు. ప్రజలు ప్రతిరోజు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. చిన్నపిల్లలకు శరీరమంతా కప్పబడే వస్త్రాలను తొడిగించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాత్రులందు దోమతెరలను వినియోగించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారిని తెలిపారు.

## నేటి నుంచి సైన్స్ సెంటర్లో బాలల సైన్స్ ఫెస్టివల్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**

రీజనల్ సైన్స్ సెంటర్లో తిరుపతి బాలోత్సవం వారి సహకారంతో బాలల దినోత్సవంలో భాగంగా శుక్ర, శనివారం రెండు రోజులు బాలల సైన్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బాలల సైన్స్ ఫెస్టివల్ను శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించి విద్యార్థులచే సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 18వ తేదీ శనివారం సైన్స్ ఫెస్టివల్లో విజేతలుగా ఎంపికైన విద్యార్థులకు టీటీడీ డీఈవో ఎం.భాస్కర్రెడ్డిచే బహుమతులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే బాలల సైన్స్ ఫెస్టివలు విద్యార్థులు, ప్రజలందరూ పాల్గొని తిలకించి జయప్రదం చేయాలని కోరారు.

## గ్రామ ప్రజలు, విద్యార్థులకు నేరాలపై అవగాహన సదస్సు: సీఐ

**పుంగనూరు, మేజర్ న్యూస్:**

పుంగనూరు మండలంలోని చంద్రమాకులపల్లె లోని సచివాలయాన్ని సీఐ రాఘవరెడ్డి గురువారం సందర్శించారు. కొంతమంది గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. చెడ్డి గ్యాంగ్, చిన్నచిన్న సమస్యలకు గొడవలు, సైబర్ నేరాల గురించి వివరించడం జరిగింది. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల విద్యార్థులకు మహిళల పట్ల జరుగు నేరాలు గురించి బాల్య వివాహాలపై, మైనర్స్ వెహికల్ డ్రైవింగ్ చేయడం ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాలు మొదలగు వాటి గురించి అవగాహన కలిగించడం జరిగింది. పాఠశాలకు వెళ్లే పిల్లలు ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి కొన్ని ఉదాహరణలు చెబుతూ పిల్లల్లో ఉత్సాహాన్ని నెలకొల్పారు.

# తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించండి

**- గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్ తనీఖీల్లో కమిషనర్ హరిత**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
నగర పరిధిలో ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్న తడి పొడి చెత్తలను వేరువేరుగా స్వీకరించాలని, స్వీకరించిన చెత్తలను నగరంలో ఏర్పాటు చేసిన న్యూ బాలాజీ కాలనీ, వినాయకసాగర్ గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు తరలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులు ఆదేశించారు. చెత్తలను తరలించే గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్ ను గురువారం కమిషనర్ హరిత తనిఖీలు చేపట్టారు. నగరంలోని ప్రతి ఇంటి నుండి చెత్త తీసుకునేటప్పుడే తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి, నగరంలో ఏర్పాటు చేసిన న్యూ భాలాజీ కాలనీ, వినాయకసాగర్ గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు తరలించే విధంగా చూడాలని మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డిలకు సూచించారు. గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఒక్క వాహనం వేయింగ్ మిషన్, సెన్సార్ ద్వారా ఎంత పరిమాణంలో చేత్త సేకరణ జరుగుతున్నదో తూకం వేయించి రికార్డ్ నమోదు చేయాలన్నారు. మరోసారి తడి పొడి చెత్తలను గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్ వద్దనే వేరు చేసి తూకివాకం వద్దనున్న రికవరీ ప్లాంట్స్ కి తరలించేందుకు తగు చర్యలు తీసుకునేలా ఒక సంపూర్ణ వ్యవస్థను చేపట్టాలన్నారు. గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్లలోని పరికరాలు అన్ని కండీషన్లో వుండేలా నిత్యం పరిశీలించాలని ఆపరేటర్లకు సూచించారు. జరుగుతున్న పనులను పరిశీలించి మరమ్మత్తులు వున్నవాటికి తక్షణమే రిపేరు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరి సూపర్ వైజర్ చెంచెయ్య, మేస్త్రీలు పురుషోత్తం, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.


గార్బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్ తనీఖి చేసి సిబ్బందికి సూచనలు ఇస్తున్న కమిషనర్ హరిత

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భూమి పూజ



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**
భారతదేశ రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం గురువారం నాడు కంగుంది గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీలో రాష్ట్ర దళిత నాయకులు భూమి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ దళిత నాయకుడు కన్నన్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేపట్టడం తనకు ఎంతో ఆనందంగా ఉందని డా. బిఆర్ అంబేద్కర్ కేవలం దళితుల కోసమే రాజ్యాంగాన్ని నిర్మించలేదని ప్రతి భారతీయ పౌరుడికి కూడా సమానమైన హక్కులు కల్పించి ప్రతి ఒక్కరికి ప్రజాస్వామ్య హక్కులను కల్పించారని ఆయన అన్నారు. అదేవిధంగా దళిత నాయకుడు కన్నన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు నడవాలని ఆయన చూపించిన మార్గాన్ని అనుసరిస్తూ మన ముందు తరానికి కూడా అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర ,జిల్లా దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




**పుంగనూరు, మేజర్ న్యూస్:**
పుంగనూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు సీఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి చిత్రపటాలకు పుంగనూరు పట్టణంలో గురువారం పాలాభిషేకం చేశారు. ఎన్నో దశాబ్దాల నుంచి కోరుకుంటున్న స్మశానవాటికల సమస్యను పరిష్కరించి, దళితుల ఆత్మగౌరవం కాపాడేలా సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడంతో మండలంలో ఎస్సీ స్మశానవాటికలకు స్థలాలు కేటాయించడంతో దళితులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాజు, పెంచుపల్లి కృష్ణప్ప, శంకరప్ప, గంగాధరం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం పంచాయతీలో వైసీపీకి భారీ షాక్

**- టిడిపిలో చేరిన 50 మంది నాయకులు - హామీల వర్షం కురిపించిన ఇంచార్జ్ డాక్టర్ థామస్**



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:**
ఎస్ఆర్ పురం మండలం వెంకటాపురం పంచాయతీలో టిడిపి మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో మీ ఇంటికి మీ థామస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ పాల్గొని ఇంటింటికి వెళ్లి పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి టిడిపిని ఆదరించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాను అదేవిధంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీలు ఇచ్చారు. అనంతరం పొదలపల్లి హరిజనవాడ లో 50 మంది వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారిని టిడిపి కండువ కప్పి పార్టీకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ పార్టీ ఏర్పడినప్పుడు నుంచి పార్టీకి పనిచేసిన తమను పట్టించుకోలేదని అందుకే చంద్రబాబు నాయుడు అభిమానంతో పార్టీలో చేరిన చేరినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో డాక్టర్ థామస్‌ను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కుప్పయ్య, మండల కార్యదర్శి దాము, ఎక్స్ ఎంపీటీసీ తంగవేలు, మండల యూత్ అధ్యక్షులు చంద్రబాబు రెడ్డి, బాలాజీ నాయుడు కార్వేటినగరం మండల అధ్యక్షులు చంగ్రాయ్ యాదవ్, జనార్ధన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతి ఆచారి, మండల బూత్ కన్వీనర్ నాగరాజు, గురు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి వాహన సేవలలో సర్పంచ్ మోహన ప్రియ



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** యం డి పుత్తూరు గ్రామ సర్పంచ్ కందాటి మోహన ప్రియ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వాసుడు శ్రీనివాసుని హృదయదేవేరి శ్రీ పద్మావతి అమ్మవారికి తిరుచానూరు లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కార్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారము రాత్రి గరుడ వాహన సేవలో పద్మావతి అమ్మవారి వేషధారణలో అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆ దేవదేవుని హృదయదేవేరి అలివేలుమంగమ్మ వారి కార్తిక బ్రహ్మోత్సవాలలో గరుడ వాహన సేవ రోజు అమ్మవారి సేవలో పాల్గొనడం జన్మ జన్మల పుణ్యమని తెలియచేసారు.

## సుశీలమ్మ మృతి బాధాకరం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దేవకి తల్లి సుశీలమ్మ మృతి బాధాకరమని వైసిపి నేత నూక తోటి రాజేష్ అన్నారు. సుశీలమ్మ మృతి చెందడంతో పుత్తూరులోని కాపు వీధిలో ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను లోకనాథ్ రెడ్డి, కేటి ప్రసాద్‌లను ఆయన ఓదార్చి ధైర్యం చెప్పారు. రాజేష్ వెంట వైఎస్ఆర్సిపి జిల్లా కోశాధికారి పుత్తూరు ధనుంజయ రెడ్డి, లోకనాథరెడ్డి, భాను ప్రకాష్, ముని రెడ్డిలు ఉన్నారు.

## కొప్పల వినోద్ అంత్యక్రియలలో బొల్లినేని



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి పంచాయతీ ఇసుకగుంట గ్రామంలో నివసిస్తున్న కొప్పల బత్తయ్య కుమారుడు కొప్పల వినోద్ కుమార్ అనారోగ్య కారణంతో ఆకస్మిక మృతికి గురికావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జే.కే స్టీల్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు గురువారం వినోద్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అందరూ ధైర్యంగా ఉండాలని ఏదైనా అవసరం వస్తే తప్పక తనకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని జగన్నాథం నాయుడు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ

**పలమనేరు, మేజర్ న్యూస్:**
పలమనేరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు జిల్లా గ్రంథాల సమస్త చైర్మన్ మైనారు మధుబాల మరియు రాష్ట్ర పౌర గ్రంథాలయ డిప్యూటీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రాచీన కాలంలో గ్రంథాలయాలు కొన్ని ధనిక వర్గాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉండేవని తదుపరి గ్రంథాలయ ఉద్యమం ద్వారా గ్రంథాలయాలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు ఈ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వీటిలో అనేక రకాల విజ్ఞానానందించే పుస్తకాలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి చెందాలని తెలిపారు. గ్రంథాల అధికారం కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారానికి ఒక్కరోజైనా గ్రంథాలయానికి వచ్చే అలవాటు చేసుకోవాలని ఈ గ్రంథాలయాలు విద్యార్థులకు ప్రజలకు విజ్ఞాన అందించడానికి ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ధనుంజయులు, రాజ్ కుమార్, మునీంద్ర, నందగోపాల్ మరియు బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు, పురప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



సూర్య
చిత్తూరు జిల్లా / తిరుపతి జిల్లా



## బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ



కార్వేటి నగరం, మేజర్ న్యూస్:
కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ 88 పోలింగ్ బూత్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని కార్యకర్తల నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి కింద 18 నుంచి 50 ఏళ్లు ఉన్న ప్రతి యువతి, మహిళకు రూ.1500 సాయం, జిల్లా పరిధిలో ఆడ బిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం.20 లక్షల మందికి ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చే వరకు నెలకు రూ.3 వేల భృతి, ఇంటింటికీ మంచి నీటి పథకం ద్వారా ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్, పూర్ టు రిచ్ పథకం గురించి వివరిస్తూ 88 వ బూత్ లో ఓటర్ వెరిఫికేషన్ చేస్తున్న బూత్ కన్వీనర్ రమేష్, సెక్షన్ ఇంచార్జీ షేక్.షబానా,పార్లమెంట్ మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్, సందాని, కార్వేటినగరం మండలం డేటా అనాలసిస్ట్ కిషోర్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగనే సీఎం కావాలి

బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:
మండలంలోని కంచనపుత్తూరు గ్రామ సచివాలయ పరిధిలో ఈ రాష్ట్రానికి జగనే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా కన్వీనర్ వేలూరు రాకేష్ మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల అట్టడుగున వర్గాలకు న్యాయం చేకూర్చగలిగిందని



తద్వారా ప్రజలు ఆర్థికంగా ఎదగలిగారని ఆర్థిక అసమానతలు పెరగడం వల్ల పేదరిక నిర్మూలన జరిగిందని అందువల్ల సీఎం జగనన్నే మళ్ళీ కావాలన్నారు.అనంతరం మాజీ సర్పంచ్ -వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, జి గురవయ్య మరియు సర్పంచ్ బి స్వప్న,ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరూ కలిసి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించడం జరిగింది.కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆరణి విద్యానాథరెడ్డి, జిల్లా కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,రాజా, పంచాయతీ కార్యదర్శి ఇందిరా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్య సేవలు

### - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



చిత్తూరు సిటీ, మేజర్న్యూస్:
జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ 8వ వార్డు సచివాలయం పరిధిలో షర్మన్ పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ పరిశీలించారు. వైద్య శిబిరంలోని కౌంటర్లను



పరిశీలించి అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ప్రజలతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని, అందిన సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఐసిడిఎస్, మెప్మా స్టాల్స్ లను సందర్శించారు. వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షల నిర్వహించి, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షన్ని షర్మిల, కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, ఎంహెచ్వో డా. లోకేష్, సీఎంఎం గోపి, వైద్యాధికారులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

## పెనుమూరు వైస్ ఎంపీపీ-2 గా జ్యోతి ఏకగ్రీవం



పెనుమూరు వైస్ ఎంపీపీ-2 గా జ్యోతి ఏకగ్రీవం ఎన్నుకున్న ఎంపీటీసీ సభ్యులు



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ-2 గా జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు

పెనుమూరు, మేజర్న్యూస్:
రాష్ట్ర ఎన్నికల కమిషన్ పెనుమూరు వైసిపి-2కు నోటిఫికేషన్ విడుదల చేసి గురువారం ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యం ఎన్నిక నిర్వహించగా పెనుమూరు ఎంపీటీసీ సభ్యురాలు జి. సుభాషిని కలవకుంట ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతిని పెనుమూరు వైస్ ఎంపీపీ -2 గా ప్రతిపాదించారు. ప్రస్తుతం మొత్తం 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా 9 మంది సభ్యులు జ్యోతిని బలపరిచారు. దీంతో పెనుమూరు వైస్ ఎంపీపీ -2 గా జ్యోతి ఎన్నిక లాంఛనమైంది. అనంతరం మహాసముద్రం దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి సభ్యులు జి దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, నియోజకవర్గ అధికార ప్రతినిధి చక్రవర్తి నాయుడు, తాటిమాకులపల్లె ఎంపిటిసి శివలింగం, చింతపెంట ఎంపీటీసీ సభ్యుడు సుబ్రహ్మణ్యం, చిన్న కలికిరి ఎంపీటీసీ సభ్యులు పలని, కామచిన్నయ్యపల్లె ఎంపీటీసీ సభ్యురాలు వాణిశ్రీ, గుత్తవాండ్లఊరు ఎంపీటీసీ సభ్యురాలు కుసుమ కుమారి, మండల కో ఆప్షన్ సభ్యులు మురాధ్, చింతపెంట సర్పంచ్ కోదండ రామిరెడ్డి, నాగిరెడ్డి నరసింహా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, పెనుమూరు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జ్యోతినాథ్, అనిల్ కుమార్ రెడ్డి, భూపతి నాయుడు, చెన్నకేశవ నాయుడు, నక్క సుబ్రహ్మణ్యం రెడ్డి, భీమినేని సుధాకర్ నాయుడు, వాసుదేవరెడ్డి, సుధాకర్ రెడ్డి, గజపతి రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27 నుంచి జిల్లాలో కుల గణన

### శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్స్ ఏర్పాటు- డిఆర్ఓ రాజశేఖర్



జిల్లాలో కుల గణన చేసేందుకు అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:
ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న కుల గణనకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ ట్రైనర్స్ ఈ నెల 17 నుంచి సిద్ధంగా ఉన్నారని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ అన్నారు. గురువారం డిఆర్ఓ ఛాంబర్లో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డితో కలసి అధికారులతో కుల గణన గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ కులగణన వల్ల సంక్షేమ పథకాలను మరింతసమర్థవంతంగా అమలు చేయవచ్చునని దేశంలోస్వాతంత్రానికి ముందు 1931లో ఈ కార్యక్రమం నిర్వహించారని, దాని ఆధారంగానే నేటికీ ప్రణాళికలు రూపొందుతున్నాయని అయితే ప్రభుత్వం తాజాగా ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించిందన్నారు.సచివాలయం యూనిట్గా సచివాలయ సిబ్బంది వాలంటీర్ల సహకారంతో కుటుంబాల నుంచి వ్యక్తిగత సమాచారం సామాజిక హెూదా సంబంధించిన సమాచారం సేకరించాల్సి ఉంటుందని ఈ సమాచారం ప్రజలు స్వచ్ఛందంగా తెలియజేయాలని అన్నారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ప్రభుత్వ రక్షణలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కుల గణన ఆధారంగా సంక్షేమ పథకాలు తొలగింపు ఉండదని స్పష్టం చేసిన డిఆర్ఓ పత్రాలు జారీకి కుల గణనకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల 27 నుంచి ప్రారంభించనుండగా ఈనెల 17 నుంచి మండల స్థాయిలో అధికారులకు అవగాహన కల్పించేందుకు మాస్టర్ ట్రైనర్స్ నియమించినట్లు తెలిపారు. చిత్తూరు అర్బన్ చిత్తూరు గుడిపాల యాదమర్రి మండలాలకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్ శివయ్య, తవనం పల్లి, బంగారుపాలెం ఐరాల పెనుమూరు మండలాలకు సంబంధించి బంగారుపాలెం ఎంపీడీఓ హరి ప్రసాద్ రెడ్డి, పలమనేరు అర్బన్ పలమనేరు పెద్దపంజాణి మండలాలకు సంబంధించి పలమనేరు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పుంగనూరు అర్బన్ పుంగనూరు సోమల చౌడేపల్లి మండలాలకు సంబంధించి డి ఎల్ డి ఓ పలమనేరు ఉమా వాణి, కుప్పం అర్బన్ కుప్పం రూరల్ శాంతిపురం గుడిపల్లి మండలాలకు సంబంధించి ఎంపీడీఓ శాంతిపురం హేమమాలిని, రామకుప్పం,వి.కోట బైరెడ్డిపల్లి, గంగవరం మండలాలకు సంబంధించి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, పూతలపట్టు,సదుం, పులిచెర్ల, రొంపిచర్ల మండలాలకు సంబంధించి పులిచెర్ల తాసిల్దార్ శేషగిరిరావు, గంగాధర్ నెల్లూరు పాలసముద్రం ఎస్ఆర్ పురం వెదురుకుప్పం మండలాలకు సంబంధించి చిత్తూరు డిఎల్డిఓ రవికుమార్, కార్వేటి నగరం, నగరి అర్బన్ నగరి రూరల్ విజయపురం మండలాలకు సంబంధించి కార్వేటినగరం తాసిల్దార్ రవికుమార్ లను నియమించగా వీరికి నోడల్ అధికారిగా జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్ రెడ్డి వ్యవహరించనున్నారు.ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ అధికారి రబ్బానీ భాష, డిడి సోషల్ వెల్ఫేర్ రాజ్యలక్ష్మి,మైనారిటీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, ఎస్ ఈ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, ఎస్డిసి డిజాస్టర్ మేనేజ్మెంట్ శివయ్య, ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, పలమనేరుమున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, డ్వామా ఏపిడి ఉమా వాణి, పులిచెర్ల తాసిల్దార్ శేషగిరిరావు, కార్వేటి నగరం తహాశిల్దార్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

## కలెక్టర్ సగిలి షణ్మోహన్



ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి భరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**
పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి క్షేత్రస్థాయిలో మార్పులు, చేర్పుల పై క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు.గురువారం వెలగపూడి నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్థితి, ఈ పి రేషియో,ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ,పిఎస్ ఈ లు, డీ ఎస్ ఈ లు తదితర అంశాలపై సమీక్షించి కలెక్టర్ లకు తగు దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలో పారదర్శక ఓటర్ల జాబితా నిమిత్తం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి చర్యలు తీసు కోవడం జరుగుతోం దన్నారు.18,19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించామన న్నారు.ఫారం 6, 7, 8 లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు పూర్తి చేసి పెండెన్సీ కనిష్ట స్థాయిలోకి తీసుకురావడం జరుగు తుందని, కొత్తగా ఓటు హక్కు నిమిత్తం నమోదు చేసుకున్న దరఖాస్తులతో పాటు మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు తొలగించి జెండర్ రేషియో సమతుల్యం చేయడం జరుగుతుందని, ఒకే డోర్ నెంబర్‌తో ఎక్కువమంది ఓటు హక్కు కలిగి ఉన్న, డోర్ నెంబర్ లేకుండా ఓటు హక్కును కలిగి ఉన్న ఓటర్ల వివరాల మీద ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందని, క్షేత్రస్థాయి సిబ్బంది తమ పరిశీలనను దాదాపు పూర్తి చేయడం జరిగిందని, త్వరలో ఆన్లైన్ చేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి నుండి అందిన వినతులను వంద శాతం పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎన్నికల కమిషనర్ కు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఎలెక్షన్ సెల్ సూపరింటెండెంట్ బ్యూలా,తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ హరిత

# అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులను చేసేందుకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో వివిధ రకాల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. నగరంలో ఏ ఏ వార్డు ల్లో అభివృద్ధి పనులు ఈ మేరకు జరిగాయనే విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులు వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అన్ని వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులు చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం, జనరల్ ఫండ్స్, 15వ ఫైనాన్స్ నిధులన్నీ కూడా అభివృద్ధి పనులను ఉపయోగించాలని చెప్పారు. ఇప్పటి వరకు అనుమతి పొందిన పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులు సిబ్బందితో కలసి నిత్యం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఆయా వార్డుల్లో పర్యటించి ప్రజలకు అవసరమైన సి.సి.రోడ్లు, డ్రైనేజీ కాలువలు తదితర పనులను గుర్తించాలన్నారు. ఆ పనులు చేసేందుకు అనుమతులు మంజూరు చేయించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, రవీంద్రా రెడ్డి, నరేంద్ర, రాజు, శ్రావణి ఉన్నారు.

# యుద్ధానికి సిద్ధం కండి

- జగన్ దగ్గర డి3 ఫార్ములా ఉంటే.... జనసేన , టిడిపి దగ్గర పీపుల్స్ ఫార్ములా ఉంది
- జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో ప్రజలు పథకాలు కన్నా ఓటు వేసే స్వాతంత్ర్యాన్ని కోరుకుంటున్నారని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. గురువారం ఆయన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. శ్రీకాళహస్తి, పీలేరు, మదనపల్లిల్లో జరిగిన జనసేన, టిడిపి సమన్వయ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ పశ్చిమ చిత్తూరు జిల్లాను ఫ్యాక్షన్ జిల్లాగా మార్చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయం కాదు... యుద్ధం చేయాలన్నారు. చంద్రబాబు తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలన్నా అనుమతి కావాలని పోలీసులు చెప్పడం దారుణమన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు రాముడికి లక్ష్మణుడిలా పవన్ కళ్యాణ్ అండగా నిలబడ్డారన్నారు. అనుభవం ఉన్న చంద్రబాబు... ఆశయం ఉన్న పవన్ కళ్యాణ్ ఏకమైంది వారి రాజకీయ ప్రయోజనాల కోసం కాదన్నారు. ప్రజలను గెలిపించడం కోసమే జనసేన, టిడిపి ఏకమయ్యాయని తెలిపారు. ప్రజా స్వామ్యాన్ని జగన్ భూ స్థాపితం చేశారన్నారు. అంధకారంలో ఉన్న రాష్ట్రానికి వెలుగులు పంచేందుకే ఇద్దరు నేతలు తపనపడుతున్నారన్నారు. వైసీపీకి ఓటు వేయకూడదని ప్రజలు ఫిక్స్ అయ్యారన్నారు. వైసిపి నాయకులు వాలంటీర్ల ద్వారా ఓట్లు తొలగిస్తున్నారన్నారు. ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తమ కుటుంబంలో 15 మంది ఓటర్లు ఉంటే అందులో 5 ఓట్లు తొలగించారన్నారు. శకుని చేతిలో పాచికలా వైసిపి చేతిలో దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. 30 రోజుల పాటు దొంగ ఓట్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఇందులో జనసేన, టిడిపి నేతలు పాల్గొని క్షుణ్ణంగా దొంగ ఓట్లు తొలగించేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జగన్ దగ్గర డి3 (ధనం, దౌర్జన్యం, దొంగ ఓట్లు) ఫార్ములా ఉంటే జనసేన టిడిపి వద్ద పీపుల్స్ (ప్రజా మద్దతు) ఫార్ములా ఉందన్నారు. శ్రీకాళహస్తితో పాటు అనేక నియోజకవర్గాల్లో జనసేన, టిడిపి నాయకులపై అక్రమంగా హత్యాయత్నం, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి సమావేశంలో టిడిపి ఇన్ చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి, జనసేన ఇన్ చార్జ్ కోటా వినుత, కొట్టే సాయి, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, పీలేరు సమావేశంలో టిడిపి ఇన్ చార్జ్ కిషోర్ కుమార్ రెడ్డి, జనసేన ఇన్ చార్జ్ దినేష్, కడప రవి, బాటసారి, మదనపల్లి సమావేశంలో అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి ఇన్ చార్జ్ దొమ్మలపాటి రమేష్, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్ భాషా, జనసేన కో కన్వీనర్ రాందాస్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దారం అనిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# 21 న సూళ్లూరుపేట కు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

**తిరుపతి, మేజర్ న్యూస్ :**
ఈ నెల 21 న ప్రపంచ మత్స్య కార దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి సూళ్లూరుపేట పర్యటించ నున్నారని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా కలెక్టర్, జెసి డికే బాలాజీ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా విధులు కేటాయించిన అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పర్యటన విజయవంతం చేయాలని అన్నారు. తిరుపతి విమానాశ్రయం, సూళ్లూరుపేట హెలిపాడ్, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశ నిర్దేశం చేశారు. శుక్రవారం ఉదయం సూళ్లూరుపేట లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రదేశాలు పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. బందోబస్తు ఏర్పాట్లు పోలీస్, ఆర్ అండ్ బి బారికెడ్స్ వంటివి చేపట్టాలని అన్నారు. మత్స్య శాఖ స్టాల్ ఏర్పాటు చూడాలని తెలిపారు. విద్యుత్ సౌకర్యం ఎ పి డి సి ఎల్ కల్పించాలని జాగ్రత్త గా చూడాలని అన్నారు.జిల్లా కలెక్టర్ సమీక్షలో డి ఆర్ ఓ పెంచల కిషోర్, లీగల్ సెల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్ డి ఓ లు కిరణ్ కుమార్, శివశంకర్ రెడ్డి, ప్రోటో కాల్ డిప్యూటీ కలెక్టరు భాస్కర్ నాయుడు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరైన మంత్రి పెద్దిరెడ్డి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



మండలంలోని జాండ్లవారి పల్లె గ్రామపంచాయతీ, జాండ్లవారిపల్లిలో నూతనంగా నిర్మించిన చీనేపల్లి యల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, విద్యుత్, భూగర్భ గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రధాన అర్చకులు పందెలపల్లి భాస్కర స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యా వాచనము, పంచ గౌరీ పూజ, వాస్తు శాంతి, జలాధి వాసం, శాంతి హెూమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టానంతరం గణపతి హెూమం, దుర్గా హెూమం, లక్ష్మీ హెూమం, సర్వ శాంతి హెూమం, ప్రాణ ప్రతిష్ట మహా కుంభాభిషేకం, సర్వదర్శనం కార్యక్రమాలను జరిపారు. అనంతరం భక్తులందరికీ అన్న, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దేవులపల్లి నాగిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, వైయస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైఎస్సార్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సదాశివరెడ్డి, హరిక్రిష్టా రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, ప్రేమానందం, డి.వెంకటరమణ రెడ్డి, డి.రామ్మోహన్ రెడ్డి, డి.కృష్ణా రెడ్డి, డి.రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**
భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం తిరుపతిలో చోటుచేసుకుంది. అలిపిరి పోలీసులు సమాచారం మేరకు మధురానగర్ కు చెందిన గిరిబాబు (27) వనమాల పేట మండలం అప్పలాయగుంటకు చెందిన యువతీని వివాహం చేసుకున్నాడు. మొదట్లో వీరు కాపురం సాఫీగానే సాగింది. గిరిబాబు మద్యానికి బానిస కావడంతో భార్యాభర్తలు ఇరువురి మధ్య అప్పుడప్పుడు గొడవలు చోటు చేసుకున్నాయి. దీంతో మృతుడు భార్య అలిగి పుట్టింటికి వెళ్ళిపోయింది. కాపురానికి రమ్మని భర్త చాలా సార్లు అడిగాడు. అందుకు ఆమె నిరాకరించింది. దీంతో కలత చెందిన భర్త గిరిబాబు భార్యకు వీడియో కాల్ చేసి ఆత్మహత్య పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం రుయా కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు అలిపిరి పోలీసులు తెలిపారు.

# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**గుడిపల్లి, మేజర్ న్యూస్:**
56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయం శాఖా వారు గురువారం నాడు గుడుపల్లి నందు మూడోవ రోజు "గ్రంథాలయోద్యమంలో పాల్గోన్న ప్రముఖులైన గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించు " అను అంశంపై టి. వెంకట రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలో ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాల వేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్.ఆర్.రంగనాథన్ గ్రంథాలయోద్యమములోని ప్రముఖులలో ఒక్కరని ఆయన పుట్టిన రోజును జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ లో గ్రంథాలయోద్యమాన్ని అయ్యంకి వెంకట రమణయ్య ఆరంభించారని. దీనిని పాతూరి నాగభూషణం



ముందుకు నడిపించి దాని వ్యాప్తికి దోహదం చేశారని. గ్రంథాలయోద్యమ వ్యాప్తికి, గ్రంథాలయ విద్య, శిక్షణ, అంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘానికి ఆయన 5 దశాబ్దాలుగా చేసిన సేవ ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ప్రాథమిక విద్య అభ్యసించే రోజుల్లోనే ఈయన తన గ్రామంలో బాలసరస్వతీ భండారము అనే గ్రంథాలయాన్ని నెలకొల్పారు. ఆయన ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులు, పత్రికా సంపాదకుడనీ. అదేవిధంగా ఈయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారని. ఆంధ్రులలో మొట్టమొదటి రాజకీయ ఖైదీగా పేరుపొందిన గాడిచర్ల హరిసర్వోత్తమ రావు స్వాతంత్ర్య సమర యోధుడిగా , పత్రికా రచయితగా, సాహితీకారుడిగా, గ్రంథాలయోద్యమ నాయకుడిగా ఆయన తెలుగు జాతికి బహుముఖ సేవలు అందించాడని. ఆంగ్ల పదం ఎడిటర్‌కు సంపాదకుడు అనే తెలుగు పదాన్ని ప్రవేశపెట్టిన మహానుభావుడని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది, గ్రంథాలయాధికారి సుగుణమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
కార్వేటినగరం భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ తోనే వైకల్యం దూరం అవుతుందని మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక భవితా కేంద్రంలో ఫిజియోథెరపీ ఆకస్మికంగా తనిఖీయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ప్రతివారం భవిత కేంద్రంలో నిర్వహించే ఉచిత ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ప్రతిరోజు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా ఫిజియోతెరపిస్ట్ సూచనల మేరకు వ్యాయామం చేయిస్తే త్వరగా వైకల్యం నయం అవుతుందన్నారు భవిత కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సహిత విద్య ఉపాధ్యాయురాలు సింధుజ రేఖ ఫిజియోథెరపిస్ట్ కిషోర్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడాలి : రాజేష్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**



ఫోర్త్ ఎస్టేట్‌గా భావిస్తున్న పత్రికా స్వేచ్ఛను రాజకీయాలకు అతీతంగా కాపాడాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీ నేత నూక తోటి రాజేష్ అన్నారు. గురువారం జాతీయ పత్రికా దినోత్సవంను పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా పనిచేస్తున్న పత్రిక లకు స్వేచ్ఛను కల్పించాలన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రపంచానికి వినిపిస్తున్న పాత్రికేయులకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు. రాజకీయాలకు అతీతంగా పత్రిక స్వేచ్ఛను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పత్రికా దినోత్సవం సందర్భంగా పాత్రికేయ మిత్రులందరికీ శుభాకాంక్షలు రాజేష్ తెలిపారు.

## నేడు టిడిపి-జనసేన ఉమ్మడి ఆత్మీయ సమావేశం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**
టిడిపి-జనసేన పార్టీల ఉమ్మడి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై చర్చించేందుకు శుక్రవారం ఇరు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు గురువారం తెలిపారు. వచ్చే 2024 ఎన్నికలకు కలిసి పోటీ చేస్తున్న సంగతి అందరికీ విధితమే. పట్టణంలోని ఈడిగ పల్లె వద్ద ఉన్న భీమినేని హెూటల్‌లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు టిడిపి-జనసేన ఉమ్మడి ఆత్మీయ సమావేశం జరుగుతుందని ఈ మేరకు ఆ పార్టీల నేతలు చల్లా రామచంద్రారెడ్డి, పసుపులేటి హరిప్రసాద్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

## అంకాలమ్మ దేవాలయం కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ట

**- బొల్లినేని దంపతులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకాలమ్మ దేవాలయం కుంభాభిషేకం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు ఆయన సతీమణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బొల్లినేని దంపతులను గ్రామస్తులు ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మొదటగా వారు దైవదర్శనం చేసుకున్నారు. అనంతరం జగన్నాథం నాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి కచ్చితంగా ఉండాలని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి శాంతి, సమాధానాలతో జీవించాలని ఆయన కోరారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా పి.సురేంద్ర బాబు

**ఐరాల, మేజర్ న్యూస్:**



బహుజన్ సమాజ్ పార్టీ చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలు అందిస్తున్న పి.సురేం ద్రబాబును చిత్తూరు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులుగా బి.పరంజ్యోతి నియమించారు. చిత్తూరు జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యవర్గానితో సమన్యాయం చేసుకొంటూ రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు జిల్లా లోని పార్టీని బలోపేతం కోసం కృషి చేయాల్చిందిగా నియామక పత్రంలో కొరియున్నారు. పి.సురేంద్రబాబు 1994 సంవత్సరంలో బహుజన్ సమాజ్ పార్టీ లో సామాన్య కార్యకర్తగా పలు ప్రాంతాలలో జరిగే పార్టీ కార్యక్రమాలలో పాల్గొని తనవంతు సేవలు అందించారు. అలాగే 2009 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు బహుజన్ సమాజ్ పార్టీకి అందించిన సేవలను అధిస్థానం గుర్తించి 2014 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం ఆగస్టు 20 వతేది వరకు బహుజన్ సమాజ్ పార్టీ చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పార్టీ కి అంకిత భావంతో తనవంతు సేవలు అందించారు. మొరంపల్లి గ్రామ పంచాయతీలో 6వ వార్డు సభ్యులుగా పి.సురేంద్రబాబు, ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అలాగే పి. సురేంద్రబాబు సతీమణి పి.భారతి 2 వ వార్డు సభ్యులుగా ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా పి.సురేంద్ర బాబు మాట్లాడుతూ నామీద నమ్మకం ఉంచి రాష్ట్ర అధిష్ఠానం తనను చిత్తూరు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు బి.పంజ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే చిత్తూరు జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీని సమాన్యంతో బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, వేద పండితులు ఆలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముద్దాయికి జైలు శిక్ష

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**
చోరీ కేసులో ముద్దాయికి సెక్షన్ 248 (2) సిఆర్పిసి మేరకు 8 నెలల జైలు శిక్ష కోర్టు విధించినట్లు సిఐ రాఘవరెడ్డి గురువారం తెలిపారు. పట్టణంలో చోరీకి పాల్పడిన కుప్పం మండలం పెద్ద బంగారునత్తం గ్రామానికి చెందిన రామచంద్రప్ప అలియాస్ రామాచారి(64) పై నేరం రుజువు కావడంతో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముద్దాయికి ఎనిమిది నెలల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ థామస్



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరం మండలం ఆర్కే విబీపీ పేట పంచాయితీ పరిధిలో రాజుల కండ్రిగ గ్రామనికి చెందిన వైఎస్ఆర్పిపి సుబ్రహ్మణ్యం తమ్ముడు కుమార్తె జ్యోతిక కాటమరాజ్ ల వివాహానికి హాజరై వధువరులను గంగాధర నెల్లూరు నియోజకవర్గ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో

# రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి.కుమార్ రాజ



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం జంబు వారి పల్లి సచివాలయ పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజ మాట్లాడుతూ, స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలైనా ఏ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని, ప్రతి ఇంటికి రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరిందని కుమార్ రాజా తెలిపారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లో అభివృద్ధి కార్యక్రమాలను స్థానికంగా ఉన్న నేతలు, వాలంటీర్లు, గృహ సారధులు ప్రతి ఒక్కరూ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, ప్రతి ఒక్క ఇంటి వారు ఎంత లబ్ధి పొందారు అనే విషయాన్ని గతంలో గడప గడప కార్యక్రమంలో వివరించడం జరిగిందని తెలిపారు. గడచిన నాలుగున్నర సంవత్సరంలో ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఏ ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదని తెలిపారు. ఇందులో భాగంగా జంబువారిపల్లె సచివాలయంలో గల పంచాయతీలలో జంబువారి పల్లి ముంగరమడుగు, దండువారిపల్లి,శాంతినగర్, ప్రజలు పొందిన లబ్ధి సుమారు 17 కోట్ల 73 లక్షల,37 వేల,869 రూపాయలు లబ్ధి చేకూరిందని దత్తాత్రేయ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్,ఎంపీపీ అమరావతి, ఎన్నారై భరత్ కుమార్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, రైతు నాయకులు జగదీశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ మొగిలయ్య , ఈఓపిఆర్డి దుర్గాప్రసాద్ రెడ్డి,పంచాయతీ కార్యదర్సులు మధు, జ్యోష్న వైసిపి నాయకులు బాబు రెడ్డి, ఆర్టీసీ బాబు, పేరకూరు చిన్న,వెంకటేష్, తలారి సోము, ఎస్. బాబు, నరేష్, అఖిల్, రాకేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,గృహ సారధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



**కుప్పం,మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతోగానో కృషిచేశారని దళిత నాయకులు కన్నన్, మునుస్వామి, రాజ్ కుమార్, సుబ్బులు లు అన్నారు.కుప్పం మండల పరిధిలోని, కంగుంది గ్రామ పంచాయతీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గురువారం టీడీపీ నేతలు భూమి పూజ జినిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన విశేష కృషి చేసిన అంబేద్కర్ విగ్రహంను కంగుంది లో ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని అందరికీ ఆదర్శప్రాయుడని వివరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుప్పం టిడిపి ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజకుమార్, రామకుప్ప మునుస్వామి, జయశంకర్, డాక్టర్ వెంకటేష్, రవి నాయక్ ,గుడిపల్లి సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వర్ రెడ్డి మృతికి చెవిరెడ్డి నివాళి



మహేశ్వర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి దంపతులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శ్రీనివాసపురం పంచాయతీ సర్పంచ్ పద్మావతి భర్త, సీనియర్ వైసీపీ నేత ఈగ మహేశ్వర రెడ్డి మృతి చెందారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీలు గురువారం వారి నివాసం వద్ద ఆయన మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. మహేశ్వర రెడ్డి మృతి కుటుంబ సభ్యులకే కాదు పార్టీకి కూడా తీరని లోటని ఆవేదన చెందారు. మహేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులకు తమ కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చివరగా మహేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.

## కె.సుందరరామా నాయుడు కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రాపురం మండలం ఎన్.ఆర్.కమ్మపల్లి పంచాయతీ ఎన్.ఆర్.కమ్మపల్లి గ్రామానికి చెందిన కె.సుందరరామా నాయుడు కర్మక్రియలకు హాజరైన పులివర్తి వినీల్ నాయకులు కలిసి సుందరరామా నాయుడు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామచంద్రపురం మండలం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఉమాపతి నాయుడు, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు, కోటేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బాక్సర్స్‌కి పథకాలు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాక్సింగ్ క్రీడాకారులు నాలుగు పథకాలు సాధించడం పట్ల జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. గత మూడు రోజులపాటు విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో ఏడవ ఎలైట్ బాక్సింగ్ స్టేట్ చాంపియన్షిప్ నిర్వహించారు. ఈ పోటీలలో తిరుపతికి చెందిన కే శోభ 52 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. అలాగే 52 నుండి 54 కేజీల విభాగంలో పి.బేబీకా బ్రాంజ్ మెడల్ సాధించింది. బాలికల 63-66 కేజీల విభాగంలో ఎస్.సుప్రియ కాంస్య పథకం సాధించింది. ఉమెన్స్ విభాగం 57-60 కేజీల బాలుర విభాగం నందు పి బాలాజీ కాంస్య పథకం సాధించారు. ఈ టీం కోచ్‌గా పి కైలాష్ బాధ్యతలు నిర్వహించారు. తిరుపతి జిల్లా విభజన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెళ్లిన బాక్సింగ్ క్రీడాకారులు నాలుగు పథకాలు జిల్లాకి సాధించడం పట్ల క్రీడాకారులను అభినందించి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు వై.ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బాక్సింగ్‌కి మరింత ప్రాధాన్యత పెరుగుతుందని అలాగే భవిష్యత్తులో బాక్సింగ్ క్రీడాకారులు మరిన్ని పథకాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఉన్నారు.

## జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీతో కలవడం శుభపరిణామం

**- శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి, జనసేన ఇంచార్జి వినూత ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పవన్ కల్యాణ్ కి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు అని తెలిపారు, సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ అనే వంద తలల రావణాసురుడిని నుంచి రాష్ట్రాన్ని తెలుగుదేశం - జనసేన కలిసి పని చేస్తాం. ఘన విజయం సాధిస్తాం, రానున్న రోజులలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం టీడీపీ జనసేన కలిసి నిర్వహిస్తమ్మన్న తెలిపారు. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ హాజరై కలిసి కట్టుగా శ్రీకాళహస్తిలో వైసీపీ ఓడించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యస్వీయూ నర్సరీ స్కూల్‌లో బాలల దినోత్సవం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా, హోం సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీ స్కూల్‌లో బాలలదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి హాజరై మాట్లాడారు. ఎస్వీ యు నర్సరీ స్కూల్ పిల్లలకు అన్ని వసతులతో అలరారుతుందని చెప్పారు. పిల్లలు వసతులు పట్ల తల్లిదండ్రులు సంతృప్తిగా ఉన్నారన్నారు. సందర్భంగా స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు గీతాలు అందర్నీ అలరించాయి.ఈ సభలో ఆచార్య కుసుమ, డా. మంజుల,ఆచార్య అనురాధ, డా సుచరిత, డా స్వరూప రాణి, డా.నీరజ పాల్గొన్నారు. బాలల పాఠశాల టీచర్లు డా సుదర్శనమ్మ, రాధిక విద్యార్థులకు ఆటపాటలు నేర్పించారు.

## సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే తిరిగి జగన్ సీఎం చేద్దాం: సర్పంచ్ సుందర్ రాజ్ ఆదాం



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం ఆన్నూరు సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు తిరిగి అమలు కావాలంటే తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేస్తే తిరిగి మరెన్నో సంక్షేమ పథకాల అమలు అవుతాయని సర్పంచ్ సుందర్ రాజా ఆదాం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ మీ ఇంటికి సంక్షేమ పథకాలు అందింటే జగనన్నను మీ ఆశీస్సులు జగనన్నకు కావాలి అన్నారు. ప్రతిగ్రామానికి సచివాలయం వ్యవస్థ, వాలంటీర్లను నియమించి మీ ఇంటికి ఏమికావాలో అడిగి మరీ తెలుసుకొని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈ సచివాలయ పరిధిలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకి ప్రతి వాలంటరీ చెప్పాలి. పాదయాత్ర 3648 నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుని దాదాపు 99 శాతం పూర్తిచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసి, స్థానిక శాసనసభ్యులు నారాయణస్వామి తిరిగి గెలిపించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. మిట్ట దళితవాడలో గత వారం 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారు తిరిగి సొంత గుడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, రాష్ట్ర మహిళ నాయకురాలు కృపా లక్ష్మి మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణ యాదవ్, మాజీ మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటరత్నం, మాజీ కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు చందు రాజు, ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్టి లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన తిరుపతి నగర అధ్యక్షులుగా వంశీకృష్ణ



తిరుపతి మేజర్ న్యూస్ :
హరి రామ జోగయ్య స్థాపించిన కాపు సంక్షేమ సేన తిరుపతి నగర అధ్యక్షులుగా గంగుపల్లి వంశీకృష్ణను నియమించారు. ఈ మేరకు వంశీకృష్ణ గురువారం నియామక పత్రం అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన కాపు సంక్షేమ సేన జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు, ఇతర కాపు సంక్షేమ సేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరంలోని అన్ని డివిజన్లో కాపు సేనను మరింత ఉధృతం చేసి పటిష్టం చేస్తానన్నారు.

## అండర్ -14 స్థాయి హాకీ , ఫుట్‌బాల్‌జట్ల ఎంపిక

చంద్రగిరి, మేజర్ న్యూస్ :
చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులు జిల్లా స్థాయి హాకీ,ఫుట్‌బాల్ అండర్ -14, పూర్వపు చిత్తూరు జిల్లా జట్ల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చంద్రగిరి ఎంపీపీ అధ్యక్షులు హేమేంద్ర కుమార్ రెడ్డి , విశిష్ట అతిథులుగా చంద్రగిరి సర్పంచ్ రూపారామమూర్తి, మండల పరిషత్ కోఆప్షన్ మెంబరు , పాఠశాల విద్యాకమిటీ కో-ఆప్షన్ మెంబర్ హరికుమార్ రెడ్డి , దోర్న కంబాల సర్పంచ్ మురళి రెడ్డి హాజరయ్యారు.జిల్లా నలుమూలల నుంచి బాల,బాలికలు, వారి వ్యాయమ ఉపాధ్యాయులు సుమారు 500 మంది హాజరయ్యారు. వీరందరికి చంద్రగిరి సర్పంచ్ రూపారామూర్తి పిల్లలకు సిబ్బందికి మధ్యాహ్న భోజన వసతి తాగునీటి సౌకర్యం కల్పించారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు. న్యాయనిర్ణేతల సమక్షంలో చిత్తూరు జిల్లా జట్ల ఎంపిక చాలా ప్రశాంతంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పాఠశాల పీఈటీలు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## బాలికలు బాధ్యతతో చదవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న అబ్జర్వేషన్ హోమ్ పర్యవేక్షణ అధికారి సి.నయోమి

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:
ప్రతి బాలిక బాధ్యతతో శ్రద్ధగా చదివిన నాడే సమాజంలో ఉన్నత స్థానాన్ని అందుకోగలరని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా సరోజినీ దేవి రోడ్డులోని ప్రభుత్వ బాలికల పరిశీలన గృహంలో జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పేర్కొన్నారు. బాలికలు ధైర్యంతో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, బాలికలు మంచి మేధాశక్తిని కలిగి ఉంటారన్నారు. ఈ కార్యక్రమాలు అబ్జర్వేషన్ హోమ్ పర్యవేక్షణ అధికారి సి.నయోమి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం జరిగిన కార్యక్రమంలో వెస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలకృష్ణ తదితరులు ప్రసంగించారు.

## స్విమ్స్‌లో మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీలు

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) హాస్పిటల్లో గుండె జబ్బులు కార్డియాక్ పేషంట్స్ సౌకర్యార్థం మాస్టర్ హెల్త్ చెకప్ ప్యాకేజీ విధానం అందుబాటులోకి తెచ్చినట్లు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్విమ్స్ లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వారి ఆధ్వర్యంలో స్విమ్స్ క్లినిక్ నందు ఓ. పి విభాగం ద్వారా ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నమోదు చేసుకొని ఈ ప్యాకెజ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ ప్యాకేజీలు సద్వినియోగం చేసుకోదలచిన వారు నమోదు కొరకు ఈ క్రింది ఫోన్ 8333997968 ను సంప్రదించాలన్నారు.

# 23 నుంచి శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం

### వేదికను పరిశీలించిన టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

తిరుపతి, మేజర్ న్యూస్ :
హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో నవంబరు 23వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ప్రారంభమవుతుందని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం వేదికను టీటీడీ ఈవో అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, సామాన్య భక్తులు హోమం, యాగం నిర్వహించడం చాలా ఖర్చుతో కూడుకునిందన్నారు. కావున భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అనునిత్యం ఈ హోమం నిర్వహించనున్నట్లు, త్వరలో శాశ్వత హోమ వేదికను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ విశేషహోమంలో పాల్గొనే గృహస్తులకు (ఇద్దరు) టికెట్ ధర రూ.1000/-గా నిర్ణయించామన్నారు. ప్రతి రోజు 50 టికెట్లు ఆన్‌లైన్‌లో, 50 టికెట్లు ఆఫ్‌లైన్‌లో, వర్చువల్ టికెట్లు ఎంత మందైన కొనుగోలు చేసి పాల్గొనవచ్చని ఈవో వివరించారు.ఈవో వెంట జేఈవోలు సదా భార్గవి,



వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, డెప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, డెప్యూటీ ఈవో శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

### నీటి సరఫరా, పారిశుధ్యంపై కమిషనర్ డా. జె అరుణ ఆకస్మిక తనిఖీలు - 10రోజుల కార్యాచరణ మేరకు క్షేత్రస్థాయిలో పనులు

చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:
నగరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు నిర్దేశించిన ముందస్తు ప్రణాళిక ప్రకారం పటిష్ట చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో నీటి సరఫరా, క్లోరినేషన్, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలపై కమిషనర్ గురువారం ఉదయం పలు ప్రాంతాల్లో





ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు చేశారు. పొన్నియమ్మ గుడి వీధిలో సరఫరా అవుతున్న నీటికి క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. నగరపాలక సంస్థ సరఫరా చేస్తున్న నీటికి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని, అమినిటీ కార్యదర్శులు రోజూ వార్డు పరిధిలో నీటి సరఫరాను పర్యవేక్షించడంతో పాటు, నీటిలో క్లోరిన్ శాతాన్ని పరీక్షించాలన్నారు. లీకేజీలు లేకుండా అరికట్టాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ టీఎల్ఎస్ఆర్ పంపింగ్ స్టేషన్, నీటి సరఫరాను తనిఖీ చేశారు. నీటిలో క్లోరిన్ శాతం, రికార్డులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా ముందస్తుగా నిర్దేశించిన 10రోజుల కార్యాచరణ మేరకు చేపడుతున్న పనులను కమిషనర్ తనిఖీ చేశారు. గ్లోరీ గార్డెన్ వద్ద నిల్వ చేరిన నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. తడి, పొడి వ్యర్థాల సేకరణ, వేర్వేరుగా తరలింపు జరుగుతుందా లేదా తనిఖీ చేశారు.

చెత్త తరలించే వాహనాల రికార్డులను పరిశీలించారు. డ్రైనేజీ కలలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలని, స్ప్రేయింగ్ పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రుల వద్ద ఫాగింగ్ చేయాలన్నారు. నగరంలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులను కమిషనర్ గురువారం ఉదయం తనిఖీ చేశారు. స్మార్ట్ రోడ్ లో భాగంగా కొంగారెడ్డిపల్లి మార్గంలో డివైడర్లలో మొక్కలు పెంచాలని, సెంట్రల్ లైటింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. సాంబయ్య కంటికి వద్ద డివైడర్ ఎక్స్టెన్షన్ పనులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మురుకంబట్టు వద్ద డివైడర్ల పెండింగ్ ఉన్న గ్రీనరీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ చెల్లముత్తు, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, సానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, ఏఈలు లోకేష్, రజని, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాళీలను భర్తీ చేయాలి



### బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి ధన్వంత్ కుమార్ డిమాండ్

తిరుపతి, మేజర్ న్యూస్ :
ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని తిరుపతి బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి జే ధన్వంత్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం టి పి ఏరియాలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు ముందు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు నిరసన చేశారు. ఈ సందర్భంగా ధన్వంత కుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న పోస్టులలో ఉద్యోగులను నియమించకపోవడంతో ఉన్న ఉద్యోగులపై రోజురోజుకు పని %శ్రీ%ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకుల్లో సిబ్బంది ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించలేకపోతున్నామని, ఉద్యోగులుకు పని భారం పెరిగి అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. బ్యాంకులలో కొత్త ఉద్యోగుల నియామక ప్రక్రియను వెంటనే చేపట్టాలని, బ్యాంకుల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలను రద్దు చేయాలన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ రంగ ప్రైవేటు బ్యాంకు ఉద్యోగులు పలు దశలలో సమ్మె చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జనార్ధన్, భాస్కర్, రేష్మ, సుమలత, నిర్మల, నరసింహులు, లక్ష్మిపతి నందగోపాల్, విఘ్నేష్ బాబు, వెంకటరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# టీటీడీలో పూర్తి పారదర్శక పాలన

- నాపై వ్యక్తిగత ఆరోపణలు సమంజసం కాదు
- టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి వాస్తవాలు తెలుసుకుని ఉంటే బాగుండేది
- మీడియా సమావేశంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

**తిరుమల మేజర్ న్యూస్**

తిరుమల తిరుపతి దేవస్థానంలో పూర్తి పారదర్శకంగా పాలన జరుగుతోందని, విస్తృతంగా ధర్మప్రచారంతోపాటు భక్తుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నామని, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి చేసిన ఆరోపణలపై ఈవో స్పందించారు. తనపై అవాస్తవాలతో కూడిన వ్యక్తిగత ఆరోపణలు చేయడం బాధాకరమని, వాస్తవాలు తెలుసుకుని ఉంటే బాగుండేదని అన్నారు. ఆయన ఆరోపణలను ఈవో ఖండించారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం సాయంత్రం ఈవో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈవోగా పనిచేయడానికి తనకు అర్హత లేదని ఆరోపించారని ఇది వాస్తవం కాదన్నారు. దేవాదాయ చట్టం 107వ సెక్షన్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా కలెక్టర్ లేదా ఆ పోస్టుకు సమానమైన హోదా ఉన్నవారు ఈవోగా పనిచేయడానికి అర్హులని తెలిపారు. తాను 1991 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ ఐడిఇఎస్ అధికారినని, 33 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ హోంశాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేశానని, ఇది ఎపిలో ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాతో సమానమని, కావున ఇది కలెక్టర్ కంటే ఎక్కువ హోదా అని వివరించారు. తిరుపతికి



చెందిన నవీన్‌కుమార్‌రెడ్డి తన అర్హతపై హైకోర్టులో పిటిషన్ వేశారని, అయితే, ధర్మాసనం తన అర్హతను పరిశీలించి అర్హుడిగా నిర్ధారిస్తూ పిటిషన్‌ను కొట్టివేసిందని తెలియజేశారు. ఢిల్లీలో తనపై క్రిమినల్ కేసు ఉందని సదరు నేత ఆరోపించారని, దీనికి సంబంధించిన వాస్తవ వివరాలు ఇలా ఉన్నాయని చెప్పారు. 2014లో ఢిల్లీ కంటోన్మెంట్ డిఫెన్స్ సిఈవోగా ఉన్నప్పుడు అక్రమ కట్టడాలపై చట్టపరంగా చర్యలు తీసుకున్నామన్నారు. 2020లో వారు కోర్టులో ప్రయివేటు కేసు వేస్తే దానికి సంబంధించిన సమన్లు గత ఏడాది జారీ చేశారని చెప్పారు. సమన్లు స్క్వాష్ చెయ్యాలని కోర్టులో కేసు వేస్తే దానిపై స్టే విధించారని తెలిపారు.

## విషజ్వరాలు..పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకోండి

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా గ్రామ, పట్టణ, నగరాల్లో విష జ్వరాలు మలేరియా జ్వరం విపరీతంగా పెరిగి పోతున్నది. కావున సంబంధిత అధికారులు పారిశుధ్యం నిర్వహించి గ్రామాల్లోని నీటి ట్యాంకులను శుద్ధి చేసి దోమల నివారణ కొరకు పాగింగ్ చేయాలన్నారు. అలాగే గ్రామ, పట్టణాల్లో మరుగు నీటి కాలువను శుద్ధి చేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి నాని, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు ఒక ప్రకటనలో కోరారు.

## కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

**ఒక ద్విచక్ర వాహనం సీజ్, ఒకరు అరెస్ట్**

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా రూరల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బంగారుపాళ్యం మండలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. టేకు మంద క్రాస్ వద్ద పందాల మడుగు గ్రామానికి చెందిన సుందరిష్ (అలియాస్) అజిత్ (21) అనే యువకుడు అమ్మడానికి సిద్ధంగా ఉంచిన 130 కర్ణాటక మద్యం ప్యాకెట్లు అతని వద్ద ఉన్న ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా 14 రోజులు పాటు రిమాండ్ కు చిత్తూరు సబ్ జైలుకు పంపడం జరిగిందని ఎస్ఐ మోహన్ బాబు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది కృష్ణయ్య, సుబ్రహ్మణ్యం గౌడ్, వెంకటేష్, కిరణ్, చంద్రకళ తదితరులు పాల్గొనడం జరిగిందన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో పలువురు ప్రముఖులు



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్ కుటుంబ సమేతంగా, సి ఆర్ పి ఎఫ్ ఐజీ వెంకట కృష్ణ, కజ కిస్తాన్,రష్యా,ఉక్రెయిన్, తదితర విదే శస్తులు వంటి పలువురు ప్రముఖులు వేరు వేరుగా గురువారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ ఎస్వీ కృష్ణా రెడ్డి, అర్చకులు,వేదపండితులు రాజ గోపురం వద్ద పూర్ణకుంభాలతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. ఎఈఓ ఎస్వీ క్రిష్ణా రెడ్డి చేతులు మీదుగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భీమారావు,చిత్తూరు జిల్లాఎస్పీ రిశాంత్ రెడ్డి, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి, చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య చిత్తూరు వెస్ట్ సి ఐ రవిశంకర్ రెడ్డి, ఐరాల తహశీల్దార్ పి.సుశీల, కాణిపాకం ఎస్ ఐ శ్రీనివాస్ ,టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్,విగ్నేష్ పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళు పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**: ఈ ఈ మోహన్ రావు**

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పేదలందరికీ ఇళ్ళు పథకం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఈ మోహనరావు మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు సూచించారు.ఎంపీడీఓ ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమావేశంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు, ఇంచార్జి ఏఈ సత్యనారాయణ ఆధ్వర్యంలో కొన్ని కీలక సూచనలు,ఆదేశాలు అందించారు వీలైనంత త్వరగా లక్ష్యాన్ని చేరుకోవాలి అని ఆదేశించారు.ఇందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి,పురోగతి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 13 సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అమర హాస్పటల్ లో మధుమేహం దినోత్సవం కార్యక్రమం




**రేణిగుంట మేజర్ న్యూస్:** మధుమేహం అనేది రాకుండా చూసుకోవటం ఎంతో ముఖ్యం మధుమేహం వ్యాధి ఒకస్సారి వచ్చిందంటే దానిని పూర్తి స్థాయిలో నిర్మూలన చేయటం కుదరదు, అని కంట్రోల్ లో ఉంచుకోవచ్చు, అని తెలిపారు. గురువారం రేణిగుంట సమీపంలో ఉన్న అమర హాస్పటల్ నందు ప్రముఖ మధుమేహం వ్యాధి స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ వరుణ్ మరియు డాక్టర్ హర్షిత రెడ్డి ప్రపంచ మధుమేహం దినోత్సవ కార్యక్రమం చేపట్టారు.మధుమేహం వ్యాధి కంట్రోల్ లో లేకపోతే జీవక్రియ అసమతుల్యత , కార్డియో వాస్క్యులర్ వ్యాధులు, నరాల మరియు మెదడుకు సంబంధించిన వ్యాధులు, కిడ్నీ సంబంధిత వ్యాధులు సంభవించవచ్చు. మధుమేహం వ్యాధి లక్షణాలు తరుచుగా మూత్ర విసర్జన, దాహం ఎక్కువగా ఉండటం, ఆకలి ఎక్కువగా ఉండటం ఇలాంటి సాధారణ లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్ గారిని సంప్రదించి అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు. 499 రూపాయలకే డయాబెటిక్ ప్యాకేజీని విడుదల చేసింది. హెచ్.బి , యఫ్.బి.యస్ , పి.పి.బి.యస్, యూరిన్ పరీక్షలు సంబంధించి ఈ ప్యాకేజీని నవంబర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయి. అని అమర హాస్పటల్ సి.ఈ.ఓ వేణుగోపాల్ ,మార్కెటింగ్ మేనేజర్ నరసింహారావు తెలిపారు.

## శ్రీసిటీని సందర్శించిన జపాన్ రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల బృందం

**శ్రీసిటీ,మేజర్ న్యూస్ :** భారత్ లోని జపాన్ రాయబార కార్యాలయ ఆర్థిక మంత్రి క్యోకో హొకుగొ నేతృత్వంలోని నలుగురు రాయబార కార్యాలయ ఉన్నతాధికారుల బృందం గురువారం శ్రీసిటీని సందర్శించింది.ఆర్థిక మంత్రితో పాటు ఎంబసీ ప్రథమ కార్యదర్శులు మసాహిరో కవాకమి,జునిచిరో సుజుకి,చెన్నైలోని జపాన్ కాన్సులేట్ అధికారి నవోకో యుజావా ఈ పర్యటనలో పాల్గొన్నారు.శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) వారికి సాదర స్వాగతం పలుకగా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు.శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం, పరిశ్రమ అనుకూల వాతావరణం పట్ల క్యోకో హొకుగో సంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో 'నంబర్ వన్' ఇండస్ట్రియల్ పార్కుగా పేరుగాంచిన శ్రీసిటీ అభివృద్ధిని వీక్షించడం సంతోషంగా ఉందన్నఆమె,శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్నిజపనీస్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి పరిచయం చేసి, ఇక్కడ మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిఫార్సు చేస్తామన్నారు.జపాన్ రాయబార కార్యాలయ ఆర్థిక మంత్రి నేతృత్వంలోని అధికారుల బృందం శ్రీసిటీ సందర్శన పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు.దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా గుర్తించబడిన శ్రీసిటీలోని వ్యాపార అనుకూల వాతావరణం, మౌళిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ సహకారం నిస్సందేహంగా వీరిని ఆకర్షించడంతో పాటు పెట్టుబడులను పెంచడానికి దోహదం చేస్తాయన్నారు.శ్రీసిటీని నేరుగా వీక్షించడం, వ్యాపార అవకాశాలను అంచనా వేయడం,మరిన్ని జపనీస్ పెట్టుబడుల సాధ్యాసాధ్యాలను పరిశీలించడం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారుల బృందం పర్యటన సాగింది. చర్చల సందర్భంగా పలు ప్రశ్నల ద్వారా శ్రీసిటీ గురించిన పలు అంశాలను తెలుసుకునేందుకు వీరు ఆసక్తిని కనబరిచారు.అనంతరం శ్రీసిటీ పరిసరాలను సందర్శించడంతో పాటు శ్రీసిటీలోని జపనీస్ పరిశ్రమల ప్రతినిధులతో వీరు సమావేశమై చర్చించారు.

## పుల్లయ్య, అహ్మద్ ఖాద్రి లకు ఘన సన్మానం

**తిరుపతి మేజర్ న్యూస్ :**



స్థానిక ఎంఆర్ పల్లి లోని ఎం వి ఎస్ మనీ కార్యాలయం నందు గురువారం ఇటీవల రాష్ట్రస్థాయి పదవులు అలంకరించిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పుల్లయ్య, రాష్ట్ర వర్ఫ్ బోర్డు నెంబర్ నియమితులైన సయ్యద్ అహ్మద్ ఖాద్రి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్ మనీ. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి వారికోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కులంలోని ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి తోడ్పడే విధంగా నా తమ్ముడు పుల్లయ్య, వైఎస్ఆర్సిపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినందుకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి చైర్మన్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ గా పుల్లయ్య కు ఇవ్వడంచాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అలాగే మైనార్టీ కి చెందిన మా అప్తుడు అహ్మద్ ఖాద్రి రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ నెంబర్ గా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు నేనున్నాను అంటూ అహర్నిశలు వారి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అహ్మద్ ఖాద్రి పనిచేస్తున్నారని తెలియజేశారు. రానున్న 20 24 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సాకం ప్రభాకర్, ఉదయగిరి రమేష్, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాబు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

## హరిజన గిరిజన వర్గాల ద్రోహి వైసిపి

**: తెలుగు యువత నాయకుడు పులివర్తి వినీల్**

**చంద్రగిరి , మేజర్ న్యూస్ :** : అంధకారంలో ఉన్న యువత భవితకు టిడిపి తోనే వెలుగులు సాధ్యమని, ఇందుకోసం చంద్రబాబు నాయుడు పాలన రావాల్సిన అవసర ముందని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు, యువ నాయకుడు వినీల్ అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం చంద్రగిరి మండలంలోని అనంత గుర్రప్ప గారి పల్లి హరిజనవాడ, పులిత్తర వారి పల్లి గ్రామాలలో టిడిపి నాయకులతో కలిసి వినీల్ ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ,యువత, మహిళలు వినీల్ కి పూలవర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. గ్రామ దేవతకు పూజలు చేసి అందరితో యోగక్షేమాలు విచారిస్తూ వినీల్ ముందుకు కదిలారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టోని వివరిస్తూ ఏఏ వర్గానికి ఎంత మేలు జరుగుతుందో తెలిపే కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి యువత ఒక బలమని, అలాంటి యువత నేటి వైసిపి పాలనలో ఉపాధి లేక ఉద్యోగాలు కరువై నిర్వీర్యమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తు అంధకారం కావటంతో పక్క రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. వైసిపి దళిత ద్రోహి అని, ప్రతిరోజు పలువురు దళితులపైన దౌర్జన్యాలు అఘాయిత్యాలు చేస్తున్నారని వివరించారు.పలువురు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు ,హరిజన గిరిజన యువత పాల్గొన్నారు.

### రేషన్ కార్డు నందు పేరు చేర్పుకై వస్తే

# సరైన స్పందన లేదన్న దరఖాస్తు దారుడు

**-మాట మాట పెరిగి కొట్టుకునే వరకు వచ్చిన దరఖాస్తుదారుడు సిబ్బంది**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన సచివాలయ ఉద్యోగి**

**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**శాంతిపురం మేజర్ న్యూస్ :** శాంతిపురం మండలం చిన్నారిదొడ్డి సచివాలయంలో గురువారం చిన్నారిదొడ్డి సచివాలయం పరిధిలోని నడింపల్లె గ్రామా చెందిన సాలమ్మ, వెంకటేసు భార్య భర్తలు వీరికి మునిరత్నం, చలపతి అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. మునిరత్నం గుడిపల్లె మండలంలో ఉపాధి హామి పథకంలో టెక్నికల్ అసిస్టెంట్గా విదులు నిర్వహిస్తున్నారు. చలపతి జీవనో పాధికోసం కూలీ పనులకు బెంగళూరు వెళ్లాడు. చలపతి భార్య బిడ్డల పేరు రేషన్ కార్డులో చేర్పించుకోవాలని గత కొన్ని రోజులుగా తిరుగుతున్నారు. సచివాలయ సిబ్బంది ఈ రోజు కాదు రేపు రావాలని ఇలా రోజులు గడుపుతూ వచ్చారు. అలా రెండు మూడు నెలల నుంచి సచివాలయం తిరుగుతున్నారు. పండగకు వచ్చిన చలపతి బిడ్డలను తీసుకుని గురువారం సచివాలయంకు వెళ్ళాడంతో రోజు లాగే ఈ రోజు కూడా సిబ్బంది నిర్లక్షంగా సమాదానం చెప్పడంతో విసుగు చెందిన చలపతి సిబ్బందిపై మండిపడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య తీవ్ర వాగ్వదం చోటు చేసుకుంది. ఇంతలో సర్పంచ్ రేణుక భర్త బాలసుబ్రమణ్యం అక్కడికి చేరుకుని జరిగిన విషయం కార్డుదారులు చెబుతున్నా ఈరోజు కాదు రేపు రమ్మన్నారు గా ఎందుకు అనవసరంగా గొడవ చేస్తున్నారని విధంగా మాట్లాడారు మిమ్మలని రేపు రమ్మన్నారు బయటకి పోండంటూ అనగా కార్డుదారులు తిరగబడి గొడవులకు దిగారు. ఈ గొడవల్లో చిన్నారి దొడ్డి సర్పంచ్ భర్త బాలసుబ్రమణ్యం పై కార్డుదా చేయి చేసుకుని దాడి చేశారు. ఇంతలో అక్కడున్న కొంత మంది ఇరువురిని సర్ది చెప్పి సముదాయించారు. సచివాలయంలో జరిగిన గొడవులు గురించి తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ అక్కడికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత కుప్పం రూరల్ సిఐ ఈవ్వరెడ్డి, రాళ్ళబూదుగూరు ఇంచార్జ్ ఎస్సై శివకుమార్ సమాచారం ఇవ్వడంతో వారు సిబ్బంది అక్కడికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకుని ఇరువురిని పోలీస్టేషన్ కు రావాలని ఆదేశించారు. గొడవులు తెలుసుకుని మండల వైసీపీ నేతలు దండపాణి, కోదండరెడ్డి, చక్రపాణి రెడ్డి రెస్కో డైరెక్టర్ రామక్రిష్ణ, చలపతి విజయకుమార్ ఇతర వైసీపీ నేతలతో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడి అక్కడి నుంచి వెళ్లి పోయారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షులు భాష్యం విశ్వనా మ్నాయుడు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, గోవిందరాజులు, మణి, చంద్రశేఖర్ ఇతర టీడీపీ నేతలు అక్కడికి చేరుకుని కార్డుదారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గొడవులు పడుకుండా సర్దుకుని పోవాలని సూచించారు. తరువాత ఇరువురు పోలీసులకు పిర్యాదు చేశారు. వారి ఫిర్యాదులను పరిశీలించిన పోలీసులు సచివాలయ ఉద్యోగి శ్రీనివాసులురెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు.

**21న బీసీ గర్జన మహాసభ**

## విజయవంతం చేయాలంటూ పిలుపు

**కుప్పం, మేజర్ న్యూస్ :** చిత్తూరులో 21వ తేదీ జరిగే బీసీ గర్జన మహాసభను విజయవంతం చేసేందుకు కుప్పం నుండి బీసీలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లాలని... టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం టీడీపీ బీసీ శ్రేణుల సమావేశాన్ని నిర్వహించారు. చిత్తూరులో జరిగే బీసీ గర్జన మహాసభకు సంబంధించి చర్చించారు

## సంక్షేమ పథకాలు అర్హులందరికీ రావాలంటే మళ్ళీ జగనన్నే రావాలి

**పెనుమూరు, మేజర్ న్యూస్:** సంక్షేమ పథకాలు అర్హులందరికీ రావాలంటే మళ్ళీ జగనన్నే రావాలి... వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్ అన్నారు. గురువారం మండలంలోని గుంటుపల్లి సచివాలయ పరిధిలో జగన్ అన్న మళ్లీ రావాలి అనే నిర్వహించారు. సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు ద్వారా రాష్ట్రంలో పేదలందరూ అభివృద్ధి చెందారని ఇంకా అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగనన్నే రావాలి కావున వాలంటరీలు గృహ సారధులు అందరూ గ్రామాల్లో జగనన్న చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు తెలియజేసి మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జగనన్న ముఖ్యమంత్రి చేయాలని తెలియజేశారు. మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గృహ సారుదులకు కిట్లను పంపిణీ చేశారు. మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, వడ్డెర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్మనోహర్, జేసీఎస్ మండల కన్వీనర్ హరికృష్ణ, కండ్రిగ మధుసూదన్ రెడ్డి ఎస్సీ సెల్ దాము, బీసీ సెల్ నీలాపండరినాథ్,,నాయకులు జగన్నాథరెడ్డి, దూదిమునీంద్ర, యతీశ్వ ర్నాయుడు,మురళి,సచివాలయ కన్వీనర్లు, గృహసార దులు, వాలంటీర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలమనేరు మున్సిపల్ చైర్మన్‌గా చాముండేశ్వరి సుధాకర్



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పురపాలక సంఘ కార్యాలయము కౌన్సిల్ హాల్ నందు గురువారం ఉదయం 11 గంటలకు పలమనేరు ఆర్డిఓ మనోజ్ రెడ్డి, ఎన్నికల అధికారి రాజశేఖర్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరిని, వైస్ చైర్మన్1 గుల్జార్‌ను, వైస్ చైర్మన్ 2 రవిని కౌన్సిలర్లు ఆమోదించి బలపరిచారు. వీరు ఎన్నికను ఎన్నికల అధికారి ఆమోదించారు. పలమనేరు మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా గుల్జార్ రవి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జిల్లా పరిషత్ చైర్మన్శ్రీనివాసులు, పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ్, డిసిసిబి చైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, తదితరులు హాజరైనారు. మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధను పలువురు రాజకీయ నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్,బిఆర్సి కుమార్,మురళి కృష్ణ,పవిత్ర,కిరణ్, కోదండ రామయ్య, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్,హేమంత్, హైదర్, మున్నా, రహీం ఖాన్, శ్యామ్, రమేష్ రెడ్డి, శశిధర్, ముజ్జు, మాజీ సర్పంచ్ శ్రీరాములు రెడ్డి, కొండారెడ్డి,రఘునాథ్,నరేష్,ప్రసాద్ రెడ్డి, లక్ష్మీపతియాదవ్,హేమంత్ యాదవ్, కమల్,షబ్బీర్, కౌన్సిలర్లు, పంజాని వైసిపి కన్వీనర్ బాగా రెడ్డి, వైసిపి నాయకు లు కార్యకర్తలు భారీగా చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పత్రికా స్వేచ్ఛను కాపాడుకుం దామని పలువురు పాత్రికేయులు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలును శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖ సంఘ సేవకుడు కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సీనియర్ పాత్రికేయులను దుశ్శాలువలతో సన్మానించారు. పాత్రికేయులు ఒకరికొరకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగవ మూలస్తంభమైన వార్తా పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వలిపి శ్రీరాములు, వీసీ వెంకటయ్య, మెహర్ కుమార్, నత్తం హరిబాబు, దామా విజయకుమార్, జయశ్యామ్, ధనశేఖర్, భక్త ,మునిశేఖర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ తెలుగుదేశం తోనే సాధ్యం : బొజ్జల రిషితా రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం 15 వార్డులో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంటా రమేష్, అబ్దుల్ కరీం, యూనిట్ షఫీ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీ వచ్చే 2024 ఎన్నికలల్లో అఖండ మెజార్టీతో గెలిపించలని తెలిపారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి జరగాలంటే గోపాలన్న పాలన రావాలని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛగా బ్రతకాలంటే తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. త్రాగు నీటి సమస్యలు రిషితా రెడ్డి దృష్టికి తీసుకు రాగ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో మొదటగా ఇపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, మిన్నల్ రవి, కంటా రమేష్,కిట్టు, గుర్రప్ప శెట్టి, కాసరం రమేష్, హేమంత్, విక్కీ, ఖాద్దర్, మిన్నల్ రవి, అస్మాత్, గోవింద్, గోపినాథ్, సుబ్బయ్య,షాకీర్ అల్లి, సుధాకర్ రెడ్డి, సుజిత్, భాస్కర్, వెంకటేష్ చౌదరి, అశ్వార్ధమా, మురళి, అశోక్ జెట్టి, రామకృష్ణ, సురేష్, కృష్ణమ నాయుడు, జిలాని, మీర్జా, మునిరజ యాదవ్,డీవీ నారాయణ, వజ్రం కిషోర్, యస్వంత్, భాస్కర్ గౌడ్, సురేష్, వెంకట రత్నం నాయుడు, బత్తయ్య, వివేక్, ఆరిఫ్, జయప్రకాశ్ రెడ్డి, హరి జెట్టి, కరీం, రామచంద్రయ్య, లక్ష్మణ్, బషీర్, సాయి నాయుడు, ఉమేష, సిద్దులయ్య, యాదగిరి , బుజ్జి, ప్రతాప్ రెడ్డి, యం యస్ రెడ్డి, ముజీబ్, బాలాజీ రెడ్డి మహిళలు మల్లీశ్వరి, సుమతి, అనిత, సుప్రజ, పద్మ, తులసి, చంద్రమ్మ, ద్రాక్షయని, అమరావతి, దుర్గ సుభాషిణి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ అసన్ ను సన్మానిస్తున్న : సర్పంచ్ నగేష్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** వైకాపా సీనియర్ నాయకులు హసన్ ను నూతనంగా రేణిగుంట కో-ఆప్షన్ సభ్యునిగా ఎన్నికయ్యారు. గురువారం నూతనంగా మండల కో-ఆప్షన్ సభ్యునిగా ఎన్నికైన హసన్ ను రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేష్ ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు, దుశాలవతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. హసన్ పడిన శ్రమకు ఎమ్మెల్యే తగిన గుర్తింపు ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైకాపా మండల ఇన్చార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ లకు షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రసూల్, జిల్లా జాయింట్ సెక్రెటరీ వార్డు మెంబర్ ఇరానీ ఖాదర్, ప్రముఖ న్యాయవాది, వార్డ్ మెంబర్ లాంకో మహబూబ్బాషా, విశ్రాంత ఉద్యోగి వెంకటేశ్వర్లు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ రెడ్డి కి నివాళులు అర్పించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిలి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయతి దోర్నకంబాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త లోకేష్ తండ్రి నారాయణ రెడ్డి మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులలో కలసి నారాయణ రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతరం కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**టీడీపీ కార్యకర్త కొమ్మినేని శేఖర్ నాయుడుకు నివాళులు**

చంద్రగిరి మండలం కొటాల పంచాయతి కొటాల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కొమ్మినేని శేఖర్ నాయుడు మృతి చెందిన విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న టీడీపీ చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులలో కలసి కొమ్మినేని శేఖర్ నాయుడు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతరం కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు అయోధ్య అక్షింతలు ఊరేగింపు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దివ్యభవ్య మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలోని బలరాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు, రామాలయ చిత్రపటం శుక్రవారం తిరుపతిలో ఊరేగింపు చేపడుతున్నట్లు వీహెచ్పీ జిల్లా సహకార్యదర్శి రమాదేవి, నగర అధ్యక్షుడు డి.నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. జై శ్రీరామ్ నినాదాల నడుమ మేకతాకాల మధ్య శ్రీకోదండరామాలయం నుంచి కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం వరకు సాయంత్రం 6 గంటలకు అయోధ్య రాముని అక్షింతలు ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనజాగరణలో మన వివిధ క్షేత్ర కార్యకర్తలు, వివిధ హిందూ ధార్మిక సంస్థలు, వీహెచ్పీ కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు జోహార్లు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** : గ్రంథాలయ ఉద్యమకారులకు జోహార్లు పలకాల్సిన అవసరం అందరికీ ఉందని చంద్రగిరి గ్రంథాలయ శాఖ అధికారిణి రెడ్డమ్మ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న పలువురికి ఉద్యమకారులకు నివాళు లర్పించారు. గ్రంథాలయ ఉద్యమకారులు చిత్రపటాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైన గ్రంథాలయాలు నేడు గ్రామాలకు విస్తరించటం ఎంతో గొప్పతనం అన్నారు. గ్రంథాలయాల వలన ఎంతోమంది పేద విద్యార్థులు తమకు కావలసిన జ్ఞానాన్ని సంపాదించుకోగలుగుతున్నారని తెలిపారు. అధిక మొత్తాలు పెట్టి పుస్తకాల కొనలేని వారు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలను తెచ్చుకొని చదువుకోగలుగుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.